# అమ్మా... నన్ను క్షమించొద్దు

కథాసంపుటి



డా॥ సి. భవానీదేవి

# అమ్మా...నన్ను క్షమించొద్దు

(కథాసంపుటి)

డా॥ సి. భవానీదేవి

**హిమబిందు పబ్లికేషన్స్**
102, గగన్‌మహల్ అపార్టుమెంట్సు,
దోమల్‌గూడ, హైదరాబాదు - 500 029.
ఫోన్ : 040-2763 6172

**Amma...Nannu Kshaminchoddu**
A Collection of Short Stories
by
**Dr. C. Bhavani Devi**
email : bhavani_54@yahoo.com

First Print 2008

Price : **Rs. 100/-**

*Cover Design :*
**Karunakar**

*Sole Distributors :*
**Visalandhra Publishing House**
Bank Street, Hyderabad
and all its Branches

*Typesetting :*
**Balaji Graphics**
Purushottam Apartments,
#106, 1st Floor, Gandhinagar,
Hyderabad - 500 080.

*Printed at :*

మా అమ్మాయి
బిందుకు
ప్రేమతో...

# నా కథల గురించి

దాదాపు మూడున్నర దశాబ్దాల నా సాహితీ వ్యాసంగం స్వాతి మాసపత్రికలో తొలి కథ ప్రచురణతో ప్రారంభమైంది. కాలక్రమంలో అనేక సాహితీ ప్రక్రియల్లో అనునిత్యం రచనలు సాగిస్తూనే అప్పుడప్పుడు కథలు రాయటం జరుగుతోంది. నా తొలి కథాసంపుటి "అంతరంగ చిత్రాలు" 1993లో వెలువడింది.

ఈ సంపుటిలోని కథలన్నీ 1996 నుండి వివిధ మాస, వార పత్రికల్లో ప్రచురితాలు. వీలయినంత వరకు కథలకు తేదీలు ఇవ్వటం కూడా జరిగింది. ఈ కథలన్నీ 'నన్ను రాయమ'ని వెంటాడి రాయించిన ఇతివృత్తాలే! నా కథల చిన్న అద్దానికి పెద్ద హృదయంతో విశ్లేషణా నేపథ్యాన్ని అందించిన ప్రముఖ కథారచయిత, విమర్శకులు శ్రీ విహారి గారికి ధన్యవాదాలు.

నా కథల్ని ప్రచురించిన వివిధ పత్రికా సంపాదకులకు, ప్రచురణలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆప్యాయంగా కృతజ్ఞతలు.

– భవాని

# కథాక్రమం


| | | పేజీ నెం. |
|---|---|---|
| 1. | నాకీ బొమ్మ చాలు | 1 |
| 2. | అనురాగస్మృతి | 7 |
| 3. | అమ్మా! నన్ను క్షమించొద్దు | 12 |
| 4. | వెలుగులోకి | 16 |
| 5. | ఆమె విముక్తి | 24 |
| 6. | ముద్దబంతిపూవులో | 31 |
| 7. | నడక | 38 |
| 8. | ఇనుపతెర | 47 |
| 9. | గోపురం | 58 |
| 10. | నవరాగం | 64 |
| 11. | నాణానికి మరోవైపు | 71 |
| 12. | యావజ్జీవితం | 76 |
| 13. | తెల్లమబ్బు | 81 |
| 14. | వినిమయం | 87 |
| 15. | కొండచిలువ | 94 |
| 16. | ప్రతీకారం | 100 |
| 17. | స్నేహం ఖరీదు | 106 |
| 19. | 'సహ'గమనం | 113 |

# ఇంత చిన్న అద్దంలో అంత పెద్ద సమాజం!

సమాజ స్వరూపాన్ని పరిశీలిస్తూ, మానవ జీవితాన్ని అధ్యయనం చేస్తూ, ఆరాధనాభావంతో సాహిత్య కృషి చేస్తున్న రచయిత్రుల్లో ప్రథమశ్రేణి విదుషీమణి డా॥ చిల్లర భవానీదేవి గారు.

ఆమె సాహిత్య వ్యాసంగం ఎంతో చైతన్యవంతమైనదీ, వైవిధ్యభరితమైనది. ఉత్తమ కవిత్వం రాశారు. 'నాలోని నాదాలు' నుండి 'అక్షరం నా అస్తిత్వం' వరకూ 6 కవితా సంపుటాలు వెలయించారు. నాటకం, 8 నాటికలు, 6 సంగీత రూపకాలు, 2 వ్యాస సంపుటాలు, 2 నానీ సంపుటాలు, అనువాదాలు, కథాసంపుటి ప్రచురించారు. భక్తి రసధునిని 'కాసెట్స్' రూపంలో తెచ్చారు. అనేక సాహితీ సాంస్కృతిక కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఇంతటి వైవిధ్యభరితమైన కృషికి గుర్తింపుగా – తెలుగు విశ్వవిద్యాలయం మొదలు ఎన్నో సంస్థల నుంచీ లెక్కకు మించిన సత్కారాలూ, సన్మానాలూ, అవార్డులూ, రివార్డులూ పొందారు. ఆ విధంగా ఆమె సంగీత సాహిత్య సమలంకృతయైన సరస్వతీమూర్తి; ప్రతిభా వ్యుత్పత్తుల సమశక్తి. భవానీదేవి Prolific creativity!

ఈ పుస్తకం భవానీదేవి రెండవ కథాసంపుటి. 1993లో 'అంతరంగ చిత్రాలు' మొదటిసంపుటి వచ్చింది.

కథారచనలో భవానీదేవిదొక ప్రత్యేకమార్గం. మనుషుల జీవిత చిత్రణతో పాటు, వారి మనస్తత్వ విశ్లేషణనీ కథాంతర్గతంగా చిత్రించగలిగిన నేర్పరి ఆమె.

'పీతకష్టాలు పీతవి' అన్నట్టు విభిన్న వర్గాలకు చెందిన మనుషులకు విభిన్న సమస్యలు. ఇందులో మధ్యతరగతివారి సమస్యలు విలక్షణమైనవి. కొన్ని కల్పించుకున్నవి, కొన్ని తెచ్చిపెట్టుకున్నవి; కొన్ని వ్యవస్థాగత భౌతిక వాస్తవాలు, కష్టాలు, కన్నీళ్లు, ఆనందవిషాదాలు, మిథ్యాగౌరవం, భేషజం, అతిశయం, ఆత్మన్యూనత, అణకువ, పిరికితనం, శతసహస్ర వైక్లబ్యాలు, అంతలో అల్పసంతోషం, అనంతకోటి angularities!

వీటన్నిటినీ తీసుకుని కథాంశాలుగా మలచే నేర్పరితనం రచయితల్లో



అందరికీ ఉండదు. మరీ ముఖ్యంగా – ఇటీవల మధ్యతరగతి గురించి కథ రాయాలంటే రచయితలకు ఒక పిరికితనం, విముఖత, బెరుకు, భయం, విరక్తి కలుగుతున్న దాఖలాలు కనిపిస్తున్నాయి. కారణం? ఇలాంటి కథలకు పత్రికల ఆదరణ అంతగా అందటం లేదు. కథాసంకలనాల్లోకి వెళ్లవు. బహుమతులకి ఎన్నికకావు. సమీక్షకులకు, విమర్శకులకు ఆనవు. విశ్లేషకులు, వ్యాసకర్తలు – వారి వారి వ్యాసాల్లో ఎక్కడా ఉటంకించరు. Sentiment కథలుగా ఒక ముద్ర వీటికి! ఛార్లీచాప్లిన్ అంతవాడు ఎక్కడో అన్నాడు 'Sentiment is more appealing than intellect' అని! అందుకని అవీ కావాలి!! కానీ పైవారందరూ ఒప్పుకోరు. ఈ ఇబ్బందికర వాతావరణంలో మధ్యతరగతి మనుషుల గురించీ, వారి అంతరంగ సంవేదనల్ని గురించి కథలు రాస్తూ పాఠకుల్ని మెప్పిస్తున్నారు భవానీదేవి. ఇదీ విశేషం. తెలిసిన మనుషుల్ని గురించి రాస్తే పాఠకులకి నమ్మకం కలుగుతుంది అంటారు – పద్మరాజుగారు. ఈ సంపుటిలోని కథల్లో మనకు తారసపడే వ్యక్తులంతా ఈ తరగతికి చెందినవారే. వీరంతా భవానీదేవికి బాగా తెలిసినవారు! వారినే మనముందుంచారు! చూడండి.

భార్యలోని రచయిత్రిని ఆలస్యంగా గుర్తించి, ఆమె నవలని అచ్చొత్తించి, తన సన్మానసభలో ఆ పుస్తకాన్ని 'సర్‌ప్రైజ్ గిఫ్ట్'గా ఆమెకు అందించే శశాంక వంటి భర్తలు ఉంటారు ('సహ'గమనం). తొలిప్రేమలోని మాధుర్యాన్ని చవిచూపి, ఆమె మరొకరి రెండో భార్యగా వెళ్తే, యాదృచ్ఛికంగా కలిసినా, తనకెప్పుడో పెళ్లయిందని అబద్ధం చెప్పి, ఆమె క్షేమం కోరి ఆమె అసహ్యాన్ని మూటగట్టుకుని వెళ్లిపోయే అశోక్ వంటి ప్రేమికులు ఉంటారు (తెల్లమబ్బు). స్నేహంలో మోసంతో, వంచనతో రెండున్నరలక్షలు నష్టం కలిగించగలిగిన తార వంటి నమ్మకద్రోహులుంటారు (స్నేహం ఖరీదు). భర్త–భార్యకి ఆమె బాధ్యతను గుర్తుచేసి ఆర్థిక విషయాల్లోనూ ఆమెను భాగస్వామిని చేయకపోతే, కుటుంబం అప్పుల్లో కూరుకుపోతుందనే వాస్తవాన్ని హితంగా పలికి, వారి జీవన గమనాన్నే మార్చే ప్రియాంక వంటి స్నేహితురాండ్రు ఉంటారు (నవరాగం). కట్నం తీసుకోని మగవాడిని మాత్రమే పెళ్లి చేసుకోదలచుకుని మాట నెగ్గించుకునే సౌమ్యవంటి ఆధునిక భావాల యువతులుంటారు (ఇనుపతెర). వీరికి విరుద్ధంగా, నాకు కట్నమిచ్చే పెళ్లి చేయండి, కట్నం లేకుండా ఏ తలకుమాసిన వాడినో నేను చేసుకోనని తల్లిదండ్రుల్ని ఇక్కట్లలోకి నెట్టివేసే 'self-centered'

తత్వం కలిగిన మాధవి లాంటి ఆడపిల్లలూ ఉంటారు (నాణేనికి రెండోవైపు). తరాల అంతరాలు పాటించకుండా స్వచ్ఛమైన ఆప్యాయతని పంచే కళ్యాణ్ నీరజ వంటి మనసున్న మనుషులుంటారు (నాకీ బొమ్మచాలు). కొండచిలువ వంటి ఒంటరితనాన్ని – అనాథ పిల్లని చేరదీయటంతో వదిలించుకున్న పరిమళ వంటి పరోపకారులుంటారు (కొండచిలువ). కుటుంబ సంబంధాల్లోని వైరుధ్యాలకి ప్రతినిధులైన కుమార్, వికాస్, రేఖ వంటి విభిన్న స్వభావాల మనుషులుంటారు (నడక). ఇలా విభిన్న పాత్రల్నీ, జీవన పట్టకంలోని విభిన్న పార్శ్వాల్నీ స్పృశిస్తూ మన మేధలో ఆలోచనల్ని గిరికీలు కొట్టిస్తారు. పాత్ర స్వభావానుసారంగా పేర్లు పెట్టటం భవానీదేవి కథల ప్రత్యేకత.

ఈ సంపుటిలో ఒక విశిష్టమైన తెలుగుకథ ఉంది. అది "వినిమయం" అనే కథ. పాఠకులకి దాన్ని ఔన్నత్యాన్ని అందించాలని ఈ కథ గురించి ప్రత్యేకంగా చెప్తున్నాను. భార్యాభర్తలిద్దరూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు. వారి బాధ్యతలూ, అవస్థలూ వారికున్నాయి. మమతకి అదనంగా అత్తగారి ద్వంద్వ మనస్తత్వం బాధ కూడా వుంది. ఆమె పనిచేస్తే చేశావని సతాయిస్తుంది; చెయ్యకపోతే చెయ్యలేదు నే ఛస్తున్నానని నసపెట్టుంది. ఒక బాబు. కారణాంతరాల వలన అత్తగారు ఆమె కూతురి దగ్గర ఉండాల్సి వచ్చింది. ఒక ఆయాని మాట్లాడుకున్నారు. ఆ so-called ఆయా – వీరిద్దరూ ఆఫీసులకి పోగానే పిల్లవాణ్ణి తీసుకుపోయి, తన యాచకవృత్తికి సాధనంగా వాడుకుంటుంది. ఇది చూసి తల్లడిల్లిపోతుంది మమత. షాక్ తింటుంది సరే. జాబ్‌కి రిజైన్ చేస్తుంది. దారుణమైన, దుర్మార్గమైన, అమానవీయమైన సంభవం. ఒక వాస్తవం. ఆయా వంటివారు ఉంటారా? సందేహించకండి. ఖచ్చితంగా ఉన్నారు. దుర్భరమైనా సత్యం సత్యమే. Truth can never be denied. అందుకే కథ పుట్టుంది! మంచికథ.

ఇక 'ఆమె విముక్తి' కథ గురించి – ఆంధ్రప్రభ ఆదివారం అనుబంధంలో నేను చాలాకాలంగా నిర్వహిస్తున్న – 'తెలుగు కథ: తేజోరేఖలు' శీర్షికలో రాశాను. తన ప్రతిభాస్వరంతో 'ఆమె విముక్తి' వంటి గొప్ప కథని రాశారు రచయిత్రి. ఈ కథలో అనసూయ మనసు నోరు నొక్కిపెట్టటానికి ఏదో ఒక వ్యాపకాన్ని కల్పించుకుని జీవితాన్ని గడిపింది. ఇప్పుడిక శరీరం సహకరించలేనని మొరాయిస్తోంది. విశ్రాంతిని కోరుతోంది. కాని మనసుదాడిని తట్టుకోవటం



కష్టంగా వున్నదామెకు. భర్త శ్రీపతి. అతను ప్రేమని ప్రకటించని స్వభావం గలవాడు. చిరాకు, విసుగు. లోతైన బావిలో నీరు ఉంటుంది కానీ అది ఎవరి దాహాన్ని తీర్చలేనప్పుడు సార్థకత ఏముంది. అతని ప్రేమా అంతే అనిపించేది. పెద్దకొడుకు, కోడలు ఎనిమిదింటికి గానీ గదిలోంచీ బయటికిరారు. సాఫ్ట్‌వేర్ కోడల్ని పొద్దున్నే లేవమని చెప్పే ధైర్యం ఎవరికుంటుంది. రెండో కొడుకు ఐఏఎస్ ప్రిపేరవుతున్నాడు. తన ట్రీట్‌మెంట్ స్కానింగ్ కోసం ఉంచిన డబ్బు అతనికి అందించే తల్లి అనసూయ.

ఇవ్వాళ నగరంలోని నక్షత్రాల హాస్పిటల్‌లో ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో స్పృహలేని స్థితిలో అనసూయ! హడావిడంతా మామూలే. ఆడవాళ్ళు తమ కోసం తాము ఎందుకు బతకరు? ఇతరుల కోసమే ఎందుకు బతుకుతారు? చివరి దశలో స్త్రీవాదం ఆలోచనలు! శ్రీపతికి తెలిస్తే – అమ్మో! అనసూయ రకరకాల మాటలు, అభిప్రాయాలు, ఆందోళనలు!

'ఎన్నాళ్ళిలా డాక్టర్?' శ్రీపతి గొంతులో కొండంత దిగులు. పేషంట్ రెస్పాన్స్‌ని బట్టి... ఎన్నాళ్ళనేది, ఇప్పుడే చెప్పలేం... అంటూ వెళ్ళిపోయాడు డాక్టర్. ఆ రాత్రి చీకటి నిర్దయగా వ్యాపించింది. ఒళ్ళంతా పైపులు, ట్యూబులతో ఉన్న భార్యకేసి పరిశీలనగా చూశాడు శ్రీపతి. సెడేషన్‌లో ఉన్న అనసూయ మత్తులో ఉంది. "సారీ అనూ! నీ బాధ చూళ్ళేకపోతున్నాను. నేను నీకేమీ చేయలేకపోయాను. కనీసం త్వరగా విముక్తి కలిగిస్తాను" అని వెంటిలేటర్ కనెక్షన్లు కొన్ని తీసేసి నిశ్శబ్దంగా వెళ్ళిపోయాడు శ్రీపతి. అనసూయ మొహంలో చెక్కుచెదరని ప్రశాంతత...నిశ్చలదీపంలా వెలుగుతోంది! ఇదీ కథ! ఆమెకు విముక్తి లభించింది!

కథలో సంభావ్యత, అసంభావ్యతల చర్చకు అవకాశం లేదు. ఎందువలన? అంటే కథాత్మకంగా అనసూయ ఒక All gone గృహిణి. ఛాయాదేవి గారి 'సుఖాంతం'లో నాయిక లాంటిది. సంసార చట్రంలో ఇరుక్కుపోయి, ఆ పళ్ళచక్రంలో నలిగి నుజ్జయిన స్త్రీ. బాధ్యతల బరువుతో కుంగిపోయిన స్త్రీ. "She is more misunderstood than understood type" ఆమె. కనీస మానవత్వ స్పందనల రోదన అయిపోయింది. శ్రీపతి ఆమెకి విముక్తి కలిగించటం కేవలం ఆమె బాధ చూడలేక మాత్రమేనా? అంటే అవునని

నిర్ధారణగా చెప్పలేం. ఎన్నాళ్లనేది చెప్పలేం. అన్న డాక్టర్ మాటలే అసలైన proximate cause గానూ భావించాల్సి వుంది.

తెలుగు కథకి ఏ వాదపు tag తగిలించటానికైనా నేను బద్ధవిరోధిని కనుక 'ఆమె విముక్తి'కీ ఏ tag అక్కర్లేదు. 'ఆమె విముక్తి' వస్తువు, శిల్పం దృష్ట్యా ఒక కథా తేజోరేఖ. జీవితంలోని సంఘర్షణల వలన సాహిత్యానికి ప్రేరణ కలుగుతుంది. కొందరి జీవితాల్లోని అంతరంగ సంఘర్షణ వలన ఉత్తమ కథా సృష్టి జరుగుతుంది. ఈ కథలో అనసూయ సంవేదన కథౌన్నత్యానికి ఆలంబన మైంది. ఒక గొప్ప కథ రాసిన భవానీదేవి గారికి అభినందనలు!!

భవానీదేవిగారి కథలు మధ్యతరగతి జీవిత వర్ణచిత్రాలు. కొన్ని మీనియేచర్స్, కొన్ని వాల్‌ప్లేట్స్, కొన్ని కుడ్యచిత్రాలు!! ఆమె నుండి మరిన్ని మంచికథల్ని ఆశిస్తూ, అభినందనలతో.

– *విహారి*

హైదరాబాద్,
4-7-2008.

# నాకీ బొమ్మ చాలు!

తూర్పు దిక్కు బద్దలైపోయి రెండు గంటలవుతోంది. రామకృష్ణ 'గీతా మందిరం' దాకా వాకింగ్ చేసి ఇంటికి తిరిగి వచ్చాడు నీరసంగా!

ఇల్లంతా నిశ్శబ్దంగా ఉంది. ఓసారి అంతా కలియచూశాడు. ఎక్కడా చడీ చప్పుడూ లేదు. కొడుకు, కోడలు ఇంకా మేడ మీంచి దిగినట్లు లేరు. గడియారం ఏడున్నర చూపిస్తోంది. నాలుక కాఫీ కోసం పీకేస్తోంది. కానీ తాను స్వయంగా కాఫీ తయారుచేసుకుంటే కోడలు ప్రమీల సృష్టించే సీన్ గుర్తొచ్చింది.

"ఏం? కోడలు కాఫీ కూడా చేసివ్వదని ప్రచారం చేయాలనుకున్నారా! నేనుండగా మీరు వంటింట్లోకి వస్తే నేను చచ్చినట్లే కదా!" గట్టిగట్టిగా చేతులు ఊపుతూ అరిచింది. ఆ దృశ్యం గుర్తొచ్చి ఒక్కసారి ఉలిక్కిపడి ఆ ఆలోచనను విరమించుకున్నాడు.

అసలు సీత పోయాక వంటింటి ఛాయలకే పోవడం తగ్గిపోయింది. సీత ఉన్నప్పుడు అప్పుడప్పుడు సరదాగా తానే తయారుచేసి ఇచ్చేవాడు. అప్పట్లో వాకింగ్ కూడా అంతగా అలవాటు లేదు. ఎనిమిది గంటలకు సీత పదిసార్లు లేపితేనే లేవడం.

సీతతో కలిసి జీవితం పంచుకున్న ఆ రోజులు రామకృష్ణ మనఃఫలకం మీంచి చెరిగి పోకుండా ఇంకా తాజాగా ఉన్నాయి. ఇంకా నిన్న మొన్న జరిగినట్లుగా ఉన్నాయి.

కొన్ని దృశ్యాలంతే!

మనిషి మర్చిపోవాలన్నా వీలు కాదు.

గోడ మీది ఫోటోలో సీత చిరునవ్వు చిందిస్తోంది!

"నన్ను గుర్తు చేసుకుంటున్నారు కదూ!" అంటున్నట్లుంది. మనసంతా చేదుగా ఉంది.

మనిషి పోతేనే గానీ జ్ఞాపకాలు ముద్ర పడవు.

"పోయినోళ్లు అందరూ మంచోళ్లు!
ఉన్నోళ్లు పోయినోళ్ల తీపి గురుతులు."

ఎక్కడి నుంచో ఆత్రేయ పాట గుండె తలుపు తీసుకుని ప్రేమగా జొరబడుతోంది.

ఎనిమిదవుతుండగా ప్రమీల మేడ దిగి వంటింట్లోకి వచ్చింది. ఆమె ఇచ్చిన కాఫీ తాగి స్తబ్దుగా తన గదిలోకి వెళ్లాడు రామకృష్ణ.

"మీ నాన్నగార్కి కూరలు తెమ్మని నిన్ననగా చెప్పాను. నా మాటలు వినిపిస్తేగా" ప్రమీల వెనుక నుంచీ మూతి మూడు వంకరలు తిప్పడం తెలుస్తోంది. కొడుకు వాసు ఏమీ మాట్లాడకపోవడం మామూలైపోయింది. మనసంతా శూన్యమంత నిస్సహాయంగా ఉంది.

* * *

వాసుకు తగిన భార్య కోసం ఎన్ని సంబంధాలు చూసింది సీత! చివరికి వాడి ఇష్టానుసారమే ప్రమీలను చేశారు.

"మాకు కోడలు కాదు. కూతురు కావాలి" అని ఆశపడ్డారు.

అటువంటిది ప్రమీల ప్రవర్తన చూడకుండా త్వరగా దాటిపోయిన సీత నిజంగా అదృష్టవంతురాలు!

"అంతసేపు గదిలో కూర్చుని ఏం చేస్తారో ఏమో!" బిగ్గరగా అరుస్తోంది కోడలు.

వాసు గుమ్మం దాకా వచ్చి అసహనంగా అన్నాడు.

"నేను మళ్లీ ఆఫీసుకు వెళ్లాలని తెలుసు కదా! త్వరగా వెళ్లి కూరలు పట్రండి."

ఆజ్ఞాపించిన కొడుక్కి కోపంగా జవాబు చెప్పాలనిపిస్తోంది. కోపాన్ని బాగా



అణుచుకోవడం అసలు చిన్నప్పటి నుంచీ అలవాటు అయిపోయింది. ఉద్యోగంలో ఉన్నప్పుడు కూడా కింది వారికీ, పైవారికీ కూడా కోపంగా బదులు ఇచ్చి ఎరగడు.

గదిలోంచి బైటకు వచ్చి కొడుక్కేసి పరీక్షగా చూస్తూ శాంతస్వరంతో.

"చెప్తే ఎందుకు తేను. అయినా నేనేం తెచ్చినా కోడలికి నచ్చదు" అన్నాడు.

"మీరు తెచ్చేవి పుచ్చినవీ, కుళ్లినవీ అయితే నాకెలా నచ్చుతాయి" పదునుగా అంది ప్రమీల.

"ఎవరైనా తెస్తే నచ్చనప్పుడు, ఎవరికి కావలసినవి వారే తెచ్చుకోడం మంచిది కదమ్మా" మెల్లగానే అన్నా ఆ మాటలు చురుగ్గా తగిలాయి.

"ఇంట్లో ఖాళీగా ఉండి ఏం చేస్తారు. చిన్న చిన్న పనులు చేస్తే తప్పా!"

"వాదాలు ఆపండిక" వాసు కసిరాడు.

మౌనంగా సంచి తీసుకుని బయలుదేరాడు రామకృష్ణ.

రౌతు కొద్దీ గుర్రం. సీత ఇలా తన వెనకేనాడూ సంచి ఇచ్చి బజారుకి పంపలేదు. తనకేం తినాలని ఉందో కనుక్కొని తెప్పించి వండి వడ్డించేది. ఆమె ఎలా తెప్పించేదో కూడా తెలీదు తనకి. కొత్త కొత్త వంటకాలు రుచికరంగా చేసి పెట్టేది. కొసరి కొసరి వడ్డించేది. ఏదైనా తినాలని ఉంది అని అడిగితే వెంటనే సంతోషంగా చేసిపెట్టేది. తను రిటైర్ కావడం, వాసు పెళ్లి... సీత పోవడం... ఏమిటో! ప్చ్... రిటైరు అయితే వచ్చిన డబ్బుతో వాసుకి స్కూటరు, ఒక చిన్న ఇల్లు కొన్నాడు. సొంత ఇల్లు కోరిక తీరకుండానే సీత దాటిపోయింది. ఇంక మిగిలింది పెన్షన్. అదీ ఇలానే ఏదో ఒక వంకతో ప్రమీల ఖర్చు చేయిస్తూనే ఉంది. ఎన్నాళ్ల నుంచో మిగిలిన చిన్నచిన్న కోరికలు కూడా తీరని జీవితం. కారు హారన్‌తో ఈ లోకంలోకి వచ్చాడు రామకృష్ణ.

* * *

కొడుకు భోజనం చేసి ఆఫీసుకి వెళ్లాడు. కోడలు మామూలుగానే స్నేహితుల ఇళ్లకి వెళ్లింది. సీత ఫోటో కేసి బెంగగా చూస్తూ కూర్చున్నాడు. డైనింగ్ టేబుల్ మీద అన్నీ ఉన్నాయి. దగ్గరుండి ప్రేమగా వడ్డించేవాళ్లు లేరు. నిజంగా సీతకెంత సహనం. విసుక్కోకుండా జీవితకాలం సేవలు చేసింది. భార్య విలువ

వృద్ధాప్యంలో తెలుస్తుంది. నిస్సారమైన వర్తమానం! ఒక్కొక్క క్షణం గడవడం ఎంత కష్టం. కొడుకు కోడలు తనతో మాట్లాడేదీ లేదు. భోజనాల దగ్గర అందరూ కలిసి కూర్చునేది తక్కువే. చిన్నప్పుడైతే అమ్మా నాన్నలతో కలిసే భోజనం చేసేవాడు. వాసుకు ఇష్టంలేని కూరలు సీత అసలు వండేది కాదు. కానీ ఇప్పుడు అవే కనిపిస్తున్నా వాడు పట్టించుకోవడం లేదు.

ఈ ఇంట్లో తనకు ఎవరున్నారని చూరు పట్టుకు వేలాడటం? సీత లేని ఇల్లు... తాను తనకే భారంగా... ఎవరో స్నేహితుడు చెప్పినట్లు ఆ వృద్ధాశ్రమంలో చేరితేనో! అక్కడైతే కనీసం తనలాంటి వాళ్లు చాలామంది... ఆత్మీయంగా... సానుభూతితో... ఒకే పడవ ప్రయాణీకులు... ఆ వూరుపోయి ఓసారి కనుక్కొని రావాలి. ఇప్పుడు బయలుదేరితే సాయంత్రానికి రావచ్చు. కొంచెం ఆలస్యం అయినా ఫర్వాలేదు. కొంచెం చూపు మసక... అయితేనేం మేనేజ్ చేసుకోవచ్చు. నాలుగు మెతుకులు నోట్లో వేసుకుని చెప్పులేసుకుని రైల్వేస్టేషన్ వైపు నడుస్తున్నాడు రామకృష్ణ. ఆయన చూపులు మాటిమాటికీ గడియారం వైపే ఆదుర్దాగా చూస్తున్నాయి.

* * *

వృద్ధాశ్రమం తోటలో ఉదయపు నీరెండలో పచార్లు చేస్తున్న రామకృష్ణ ఎవరో పిల్చినట్లనిపించి తలెత్తి చూశాడు.

పచ్చగా హుందాగా టక్‌చేసుకున్న ఆ యువకుడు తననే పిలుస్తున్నాడు.

"ఏంటి బాబూ?" రెండడుగులు వేశాడు రామకృష్ణ.

"బాబుగారూ... నేను వినోద్!"

రామకృష్ణకు ఆ మాటలకి కళ్లు మెరిశాయి. తరువాత చెమర్చాయి.

"నువ్వా బాబూ..వినోద్! ఎన్నాళ్లకి..." చేతులు పట్టుకొని ఆనందాశ్చర్యాలతో ఎమోషనల్‌గా అయిపోయాడు.

ఇక వినోద్ క్షణం ఆలస్యం చేయలేదు. బలవంతపెట్టి రామకృష్ణను ఖాళీ చేయించి వృద్ధాశ్రమం నుంచి తమ ఇంటికి తీసుకెళ్లాడు. రామకృష్ణ ఎంత వారించినా వినలేదు.

* * *



ఏనాటి బంధం. ప్రాణస్నేహితుడు కొడుకు వినోద్. ఉప్పెనలో తల్లిదండ్రులు ఇద్దరూ కొట్టుకుపోతే చేరదీసి పెంచాడు రామకృష్ణ. వాసుకీ, వినోద్‌కీ జరిగిన తగాదాలకి కారణం వాసులోని అసహనమేనని తెల్సినా చేసేదేమీ లేక వినోద్‌ని చిన్నప్పుడే హాస్టల్‌కి పంపేశాడు. ఆ రోజు సీత కూడా ఎంతో బాధపడింది. వినోద్ అలానే చదువుకుని చిన్న ఉద్యోగం కూడా సంపాదించుకుని ఒకింటివాడవడం ఆనందకరం! ఉన్నతమైన ఉద్యోగిగా ఎదిగినట్లు తెలుస్తుంటే మనసు బెలూన్‌లా ఎగురుతోంది.

కారు ఇంటి ముందు ఆగుతుంటే వినోద్ భార్య, మూడేళ్ల కొడుకు సంతోషంగా బైటికొచ్చారు. వారిని రామకృష్ణకు పరిచయం చేశాడు వినోద్.

తన పాదాలకు నమస్కరిస్తున్న నీరజను మనసారా ఆశీర్వదించాడు రామకృష్ణ. "దీర్ఘసుమంగళీభవ" అంటూ.

తల్లిని అనుసరిస్తున్న అభిషేక్‌ని ఎత్తుకొని ముద్దాడాడు.

* * *

అడుగడుగునా ఆ ఇంట్లో జరుగుతున్న మర్యాదలకి మనసు పులకరించి పోతోంది. భారమవుతోంది. భయం కలుగుతోంది.

"నీరజా! బాబుగారికేం కావాలో చూడు. నేను ఆఫీసుకు వెళ్లి వస్తాను."

మర్నాటినుంచీ రెండురోజులు సెలవుపెట్టాడు వినోద్. ఎవరెవరినో పిలిచి తనని ఆకాశమంత ఎత్తుల్లో పరిచయం చేస్తుంటే వారించాడు రామకృష్ణ.

"బాబు వినోద్! వృద్ధాప్యంలో నువ్వు నాకు ఇస్తున్న ఆప్యాయతానురాగాల ముందు నేను చేసింది చాలా తక్కువ. నేను మీకు అతిథిని కాను. మీ ఇంట్లో వ్యక్తిని. ఎవరికైనా ఎక్కువ మర్యాదలు చేస్తే కొన్నాళ్లకు భారమవుతారు.

నా కోసం మీ దైనందిన కార్యక్రమం మార్చుకోవద్దు. మీ ఇంట్లో వ్యక్తిగా చూస్తే చాలు. నాకీ బొమ్మ చాలు అంటూ అభిషేక్‌ని హృదయానికి హత్తుకున్నాడు రామకృష్ణ ప్రేమగా.......

"మీ రాక వల్ల అనాథలమైన మేము ఎంత ఆనందంగా ఉన్నామో! మీకు ఎలా చెప్పాలో అర్థం కావటం లేదు. అందుకే ఇలా..." నసిగాడు వినోద్.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=806**

* * *